షార్‌కు చేరిన రాకెట్ పరికరాలు



శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్ నుంచి ఈ ఏడాది భారీ ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వాహక నౌకలకు వినియోగించే పరికరాలను గురువారం రాత్రి ఇస్రో ప్రధాన కేంద్రమైన బెంగళూరు నుంచి షార్‌కు తీసుకొచ్చారు. బెంగళూరు నుంచి రోడ్డుమార్గాన ప్రత్యేక వాహనంలో సీఐఎస్ఎఫ్, పోలీసుల భద్రత నడుమ షార్ లోపలకు తీసుకెళ్లారు. ఈ వాహనంలో రాకెట్‌కు వాడే పరికరాలతో పాటు ఇంధన తయారీకి వినియోగించే మిక్స్‌డ్ ప్రాజెక్టుకు సంబంధించిన చిన్న ట్యాంకులు కూడా ఉన్నాయి. గగన్‌యాన్ వంటి భారీ ప్రయోగాలకు వాడే పరికాలు కూడా ఇందులో ఉన్నట్లు తెలిసింది.

- సూళ్లూరుపేట

రంజాన్ ప్రార్థనల్లో వైసీపీ అభ్యర్థి ప్రచారం



ముస్లింలనుద్దేశించి మాట్లాడుతున్న నూకతోటి రాజేష్

నాగలాపురం ఏప్రిల్ 11: నాగలాపురం ఈద్గాలో జరిగిన రంజాన్ ప్రార్థనల్లో సత్యవేడు వైసీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ పాల్గొని హామీలివ్వడం చర్చనీయాంశమైంది. సత్యవేడు నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా ఎటూ కచ్చితంగా గెలిపిస్తారని చెబుతూ తాను గెలిచిన తరువాత ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. నాగలాపురంలోని ముస్లింలు తమకు శ్మశాన వాటిక, ఈద్గాలకు స్థలాన్ని కేటాయించాలని ఎప్పట్నుంచో కోరుతున్నారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు స్థానిక పాత జూనియర్ కాలేజి సమీపంలో శ్మశాన స్థలాన్ని కేటాయిస్తూ పట్టా మంజూరు చేశారు.ఫిబ్రవరిలో మంజూరైన ఆ పట్టాను మాత్రం వారికివ్వనేలేదు.ఈ నేపథ్యంలో స్థానిక వైసీపీ నాయకులు ఎన్నికల వేళ రాజకీయ డ్రామాకు తెరలేపారు. శ్మశాన వాటిక కోసం కేటాయించిన ఆ స్థలాన్ని ఈద్గా కోసం కేటాయిస్తున్నట్లు, అదికూడ వైసీపీ అభ్యర్థి చొరవతోనే ఈ స్థలం మంజూరైనట్లు కలరింగ్ ఇచ్చుకున్నారు. దీంతో రాజేష్‌ను పిలిపించి ప్రార్థనల్లో కూర్చోబెట్టి, గెలిస్తే కాంపౌండ్ వాల్ నిర్మిస్తానన్న హామీని ఇప్పించారు. ఈద్గా స్థల విషయమై స్థానిక వీఆర్వో నాగభూషణాన్ని వివరణ కోరగా.... నాగలాపురంలో ఈద్గాకు ఎలాంటి స్థలం కేటాయించలేదని, శ్మశాన స్థలం మాత్రమే కేటాయించినట్లు తెలిపారు.

సీఈవో గారూ...

ఫిర్యాదులపై చర్యలేవీ?

- నేడు తిరుపతిలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పర్యటన

తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో వెలుగు చూసిన అక్రమాలపైన దర్యాప్తు నత్తనడకన సాగుతోంది. పాత్రధారుల్లో కొందరు సస్పెండ్ కాగా సూత్రధారులెవరన్నది దర్యాప్తు అధికారులు ఇంకా తేల్చలేదు. దీంతో అధికారులతో అక్రమాల ఆట ఆడించిన తెర వెనుక వ్యక్తులు దర్జాగా తిరుగుతున్నారు. అప్పటి ఎన్నికల్లో అక్రమాలకు అవకాశమిచ్చిన ఓటర్ల జాబితాలోని 38 వేల ఆబ్సెంట్ ఓటర్ల పేర్లు ఇంకా తొలగించనే లేదు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో పలు అవకతవకలు, ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయి. దీనిపై అసంఖ్యాకంగా ఈసీకి ఫిర్యాదులందాయి.ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో పనిచేస్తున్న పలువురు అధికారులపై నేతల నుంచీ ఆరోపణలు వస్తుండగా జనంలోనూ అనుమానాలున్నాయి. రేణిగుంటలో ఇటీవల పట్టుబడిన ఎన్నికల తాయిలాలకు సంబంధించి అధికారులు దాగుడుమూతలాడుతున్నారు. టీటీడీ పాలక మండలి ఛైర్మన్ మీద, ఈవో మీద అనేక ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా ఇంతవరకూ ఎలాంటి చర్యలూ లేవు.ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం తిరుపతికి చేరుకున్న రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై కాసేపు అధికారులతో సమీక్షించారు.శుక్రవారం మహిళా వర్శిటీలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన పరిశీలించనున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. తరువాత సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షించనున్నారు.ఈ సందర్భంగా జిల్లాలో కొంతకాలంగా సంభవించిన ఘటనలు, తాజా పరిణామాలపై ఆయన దృష్టి సారిస్తారని రాజకీయ వర్గాలతో పాటు జిల్లా ప్రజానీకం కూడా ఆశిస్తున్నారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



తిరుచానూరు పద్మావతీ దేవి దర్శనానంతరం ఆలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా దంపతులు

ఓటర్ల జాబితా నుంచీ తొలగని 38 వేల ఓటర్ల పేర్లు

తిరుపతి ఉప ఎన్నికల్లో స్థానికంగా నివాసం లేని 38 వేల ఓటర్లను అధికార పార్టీ నేతలు గుర్తించి వారి పేరిట అక్రమాలకు పాల్పడిన నేపథ్యంలో ఆ పేర్లను ఇంతవరకూ జాబితా నుంచీ తొలగించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈసీ ఓటర్ల జాబితాలో ఈ 38 వేల ఓటర్లనూ గుర్తించింది. ఆ వివరాలు పూర్తిగా ఈసీ వద్ద వున్నాయి. వారు వాస్తవంగా ఓటర్లా, తిరుపతిలోనే నివాసముంటున్నారా అన్నది తేల్చడం పెద్ద సమస్య కాదు. బీఎల్వో స్థాయి నుంచీ ప్రభుత్వానికి విస్తృత యంత్రాంగం వుంది. బూత్ స్థాయిలో బీఎల్వో పరిశీలిస్తే తేలిపోతుంది. అదీ కాకుంటే ఆ ఇంటి అడ్రసుతో నోటీసులు పంపితే ఓటర్లు స్వీకరించి సమాధానం ఇవ్వాలి.ఆ ప్రక్రియలోనూ వాస్తవాలు తేలుతాయి. అయితే ఈ ఓటర్ల ఆచూకీ లేదని సమాచారం. అంటే నిజంగా వారు తిరుపతి నుంచీ ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోయి వుండాలి. ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు తరలిపోయి వుండాలి. అది కాదంటే అధికార పార్టీ నేతలు చేర్పించిన దొంగ ఓటర్లయినా వుండాలి. ఇందులో ఏ ఒక్కటి నిజమైనా ఆ పేర్లను జాబితా నుంచీ తొలగించాలి. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం నోరు మెదపడం లేదు. ఇంత జరిగినా ఆ పేర్లు జాబితాలో కొనసాగుతుంటే ఈసీ మార్గదర్శకాలకు అర్థమే లేదు.

రేణిగుంటలో పట్టుబడిన తాయిలాలపై దాగుడుమూతలు

రేణిగుంటలో ఇటీవల నాలుగు ప్రైవేటు గోదాముల్లో రూ. కోట్ల విలువైన వైసీపీ ప్రచార సామగ్రి పట్టుబడింది. దానిపై పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. అయితే ఈ వ్యవహారం కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా మారింది. పట్టుబడిన వైసీపీ ప్రచార సామగ్రిలో చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు అధికార పార్టీ నేతల ఫొటోలు, పేర్లతో కూడిన పలు వస్తువులు లభించాయి. అవన్నీ ఓటర్లకు పంపిణీ చేయాల్సిన తాయిలాలు. పార్టీ ప్రచార సామగ్రి అంటే పార్టీ చిహ్నాలతో కూడిన జెండాలు, టోపీలు, బ్యానర్లు, స్టిక్కర్లు వుంటాయి. అంతవరకూ అభ్యంతరం లేదు. కానీ మహిళలు పెట్టుకునే బొట్టు బిళ్ళలు, చీరలు, రిస్టు వాచీలు, లౌడ్ స్పీకర్లు, వాటి స్టాండ్లు వంటివి నిస్సందేహంగా ఓటర్లకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించినవే. స్పీకర్లు సాధారణంగా ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు అందజేసేవి. ఇవన్నీ తాయిలాలే. నేతల ఫొటోలు, పేర్లు వాటిపై వున్నా సదరు నేతలపై కేసులు నమోదు కాలేదు. కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదు. గోదాములను అద్దెకు తీసుకున్నది కూడా అధికార పార్టీ అవసరాల కోసమే. నేతలను వదిలిపెట్టి గోదాముల నిర్వాహకులపై కేసు పెట్టి చేతులు దులుపుకున్నారు.

టీటీడీ ఛైర్మన్, ఈవోల మీద ఫిర్యాదుల వెల్లువ

సార్వత్రిక ఎన్నికల వేళ టీటీడీ పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డిపై, ఈవో ధర్మారెడ్డిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనేది వారిపై ప్రధాన ఆరోపణ. ఛైర్మన్ కుమారుడు అభినయ్‌రెడ్డి తిరుపతిలో అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో అతడికి అనుకూలంగా ఇటీవలి కాలంలో పలు నిర్ణయాలు తీసుకున్నారని ఇప్పటికే బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేశారు. టీటీడీకి చెందిన వేలాదిమంది ఉద్యోగులు,వారి కుటుంబీకులు తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లుగా వున్న సంగతి తెలిసిందే. ఐదువేల మందికి పైగా ఉద్యోగులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు, మరికొన్ని వేలమందికి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టీటీడీ నిధులతో నగరంలో రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇవన్నీ నగర ఓటర్లను ప్రభావితం చేసేవే. కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి తమ పదవి, ఉద్యోగాలను అడ్డం పెట్టుకుని అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని అడ్డుకోవాలని, వారిని ఆయా స్థానాల నుంచీ తొలగించాలని ఈసీకి ఫిర్యాదులు అందుతున్నాయి. టీటీడీ ఉద్యోగులు పలువురు అధికార పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో బహిరంగంగా పాల్గొన్నా చర్యల్లేవు.

తిరుపతి ఉప ఎన్నికల అక్రమాలపై నత్తనడకన దర్యాప్తు

తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో పలు అక్రమాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తిరుపతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఓటర్ల జాబితాలో స్థానికంగా నివాసం లేని 38 వేల మంది ఓటర్లను గుర్తించి అధికార పార్టీ నేతలు కొందరు భారీ అక్రమానికి పాల్పడ్డారు. అందులో 35 వేల ఓటరు కార్డులను అక్రమంగా డౌన్‌లోడ్ చేశారు. వాటికి డూప్లికేట్ కార్డులు తయారుచేశారు. అందులో ఓటరు ఫొటోలు మార్చారు. వాటి సాయంతో దొంగ ఓట్లు భారీగా వేయించారు. ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఈసీ విచారణ జరపగా నిజమని తేలింది. ఐఏఎస్ అధికారి సహా పలువురు దిగువ స్థాయి అధికారులు సస్పెండయ్యారు. క్రిమినల్ కేసు కూడా నమోదైంది. కాకపోతే ఈ అక్రమానికి అసలు కారకులెవరన్నది బహిరంగ రహస్యమైనా వారిని బాధ్యులుగా గుర్తించే దిశగా దర్యాప్తు సాగలేదు. అర్థాంతరంగా ఆగిపోయింది. దీంతో బాధ్యులైన అసలు వ్యక్తులు దర్జాగా ప్రజా జీవితం గడుపుతున్నారు.

చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి అధికారులపైనా ఆరోపణలు, అనుమానాలు

చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పరిధిలో కింది స్థాయి ఉద్యోగులు మొదలుకుని పై స్థాయి అధికారుల వరకూ పలువురిపై ఆరోపణలు, అనుమానాలు వున్నాయి. వారంతా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. అధికార పార్టీ నేతల ఒత్తిడితో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వైసీపీ నేతల కోడ్ ఉల్లంఘనలను చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని వీరిపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఓటర్ల జాబితాలలో తప్పులను సరిదిద్దాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా బీఎల్వోల నుంచీ ఈఆర్వోల దాకా పట్టించుకోలేదనే ఆరోపణలున్నాయి.జిల్లా పర్యటనలో వున్న సీఈవో ముఖేష్ కుమార్ మీనా వీటన్నింటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సి వుంది. లేనిపక్షంలో ఈసీ నిబంధనలకు, మార్గదర్శకాలకు అర్థమే లేకుండా పోతుందన్న అభిప్రాయం జనంలో ఏర్పడే ప్రమాదముంది.

అంగన్‌వాడీ కార్యకర్తపై వైసీపీ శ్రేణుల దాడి



తనపై దాడికి ఉపయోగించిన రోకలిబండను చూపుతున్న బేబి షాలిని

తొట్టంబేడు, ఏప్రిల్ 11: అంగన్‌వాడీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసిన సంఘటన శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు గ్రామం ఈశ్వరయ్య కాలనీలో గురువారం చోటుచేసుకుంది.బాధితురాలు బేబి షాలిని,ఆమె సోదరి విజయమ్మ కథనం మేరకు.... ఏర్పేడు మండలం చింతలపాళెం గ్రామం మరాఠీపురం నక్కలకాలనీలో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న బేబి షాలిని ఈశ్వరయ్య కాలనీలో వుంటున్న తల్లిదండ్రుల వద్ద కుమారుడితో ఉంటోంది.వైసీపీ ప్రభుత్వం అంగన్‌వాడీలకు చేసిన అన్యాయంపై అప్పుడప్పుడూ బంధువులతో మాట్లాడేది.దీంతో ఆమెను టీడీపీ సానుభూతిపరురాలిగా భావించిన వైసీపీ కార్యకర్తలు శత్రు భావంతో వుండేవారు. గురువారం బేబి షాలిని ఒంటరిగా ఇంటి వద్ద వుండడం గమనించి డబ్బారాధిక, రానానవిత, డబ్బా చరణ్, కొండి, సారయ్య తదితరులు 20మందికి పైగా విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు.ప్రస్తుతం బేబి షాలిని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.ఈ విషయమై శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్‌ని అడగ్గా వారంతా బంధువులేనన్నారు. దాడిలో ఇరువర్గాలకూ గాయాలైనట్టు పేర్కొన్నారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రంజాన్ ప్రార్థనల్లోనూ రాజకీయం

- చిత్తూరులో వైసీపీ అభ్యర్థి ప్రచార ప్రసంగం
- టీడీపీ నేతలకు మైక్ ఇవ్వకుండా ఆగడం



ఈద్గా వద్ద వైసీపీ తీరుతో రెండు వర్గాల మధ్య తోపులాట

చిత్తూరు, ఏప్రిల్ 11: చిత్తూరులోని ఈద్గాలో గురువారం జరిగిన రంజాన్ ప్రార్థనలో వైసీపీ నేతలు రాజకీయం చేశారు. ఆ పార్టీ అభ్యర్థి విజయానంద రెడ్డి మైక్ తీసుకుని దాదాపుగా ఎన్నికల ప్రచారంలా ప్రసంగించారు. అప్పటి వరకు దూరంగా ఉన్న టీడీపీ నేతలంతా స్టేజీ వద్దకు వచ్చి తమకూ మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని కోరారు. ఆ వెంటనే వైసీపీ కార్యకర్తలు మైకు దాచేశారు. కనెక్షన్‌ను కట్‌చేశారు. వైసీపీ అభ్యర్థికి మాట్లాడేందుకు అవకాశం కల్పించినవారు తమకు ఎందుకు ఇవ్వరని ప్రభుత్వ ఖాజీని టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ముస్లిం నేత అత్తుభాయ్ తదితరులు ప్రశ్నించారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు మైక్ ఇవ్వాలని కోరారు. మైకును ఇచ్చేది లేదంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అరవడంతో ఉద్రిక్తత నెలకొంది, ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో ఖాజీ తన నెక్ మైక్‌ను గురజాల జగన్మోహన్‌కు ఇవ్వగా.. ఆయన మాట్లాడే ప్రయత్నం చేయగానే వైసీపీ అల్లరిమూకలు మైక్‌సౌండ్ వినిపించకుండా స్విచాఫ్ చేశారు. దీంతో టీడీపీ తరపున వచ్చిన నాయకులు ఇలా చేయడం భావ్యం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. పవిత్ర రంజాన్ రోజున ముస్లింల మనోభావాలను గౌరవించి తాము వెళ్లిపోతున్నట్లు టీడీపీ నేతలు తెలిపారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్దిచెప్పారు. మరోవైపు వైసీపీ నేతలు, కార్యకర్తల తీరుపై ముస్లింల నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. తాము ఉపవాస దీక్షలు విరమించి.. రంజాన్ ప్రార్థనలు చేసుకుంటున్న వేళ.. రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ ఇలా వ్యవహరించడం దారుణమని పలువురు పేర్కొన్నారు.

అతివేగానికి ముగ్గురు యువకుల బలి



మృతులు చైతన్య, అజయ్, జగదీష్ (ఫైల్ ఫోటోలు)

తిరుచానూరు/వరదయ్యపాళెం, ఏప్రిల్ 11: అతివేగం కారణంగా జరిగిన రెండు ప్రమాదాల్లో ముగ్గురు యువకుల నిండు ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. తిరుచానూరు ఎస్ఐ జగన్నాథ రెడ్డి కథనం ప్రకారం.... నెల్లూరుకు చెందిన చైతన్య(18) ఐటీఐ పూర్తి చేసి శ్రీకాళహస్తి సమీపంలోని ఓ పరిశ్రమలో అప్రెంటీస్ చేసేవాడు. తిరుచానూరు సమీపంలోని దామినేడు హౌసింగ్‌కాలనీలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. గురువారం వేకువజామున దామినేడుకు చెందిన అజయ్(17)తో కలిసి మోటార్ సైకిల్‌పై తిరుపతిలోని లక్ష్మీపురం సర్కిల్‌కు వెళ్లాడు.మరో స్కూటర్‌పై స్థానికంగా ఉన్న వీరి స్నేహితులు భాస్కర్, సందీప్ కూడా టీ తాగడానికి లక్ష్మీపురం సర్కిల్‌కు వచ్చారు. నలుగురూ టీ తాగాక చైతన్య, అజయ్ తిరిగి దామినేడుకు బయలుదేరారు. ఫ్లై ఓవర్ ముగిసే స్థలం వద్ద ఓ కల్యాణ మండపం గేటును వీరు ప్రయాణిస్తున్న స్కూటర్ అతివేగంగా ఢీకొంది.దీంతో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. వెనుకే వచ్చిన భాస్కర్, సందీప్ వెంటనే 108అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో ఆటోలో ఆస్పత్రికి తరలించారు. చైతన్య మార్గమధ్యంలోనే మృతి చెందగా అజయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు.కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను రుయా మార్చురీకి తరలించారు. శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించాక శవాలను బంధువులకు అప్పగించనున్నారు. అజయ్ ఇటీవల పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్ష రాశాడు. వీరి మృతితో రెండు కుటుంబాలూ విషాదంలో మునిగిపోయాయి. కాగా వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరుకు చెందిన జగదీష్ (28) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. శ్రీసిటీ ఎస్ఐ శ్రీకాంత్ కథనం మేరకు..చిన్నపాండూరు సమీపంలోని ఏజీఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న జగదీష్ గురువారం మధ్యాహ్నం 3గంటలకు బైక్‌లో ఇంటికి వస్తుండగా రాచపాళెం మలుపు కోనాక్షమ్మ ఆలయ సమీపంలో బస్సును ఓవర్ టేక్ చేయబోయి అదుపు తప్పి కింద పడిపోయాడు. అక్కడికక్కడే జగదీష్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీసులు సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.జగదీష్ మృతి విషయం తెలిసి 8 నెలల గర్భవతి అయిన ఆయన భార్య దిగ్భ్రాంతికి గురైంది. ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో గీతాంజలి



అచ్చ తెలుగు హీరోయిన్ అంజలి తాను నటించిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రం విడుదల సందర్భంగా గురువారం తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు.

అదను చూసి దురాక్రమణ

- రెచ్చిపోతున్న ఆక్రమణదారులు
- కొమ్ము కాస్తున్న అధికార పార్టీ నేతలు
- పట్టించుకోని అధికారులు

తిరుపతి రూరల్, ఏప్రిల్ 11: తిరుపతి రూరల్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికారపార్టీ ముఖ్య నేతల అండతో జరిగే ఈ ఆక్రమణలు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక పెచ్చుమీరిపోయాయి. అధికారులకు తెలిసినా మిన్నకుండడంతో ఆక్రమణలకు హద్దూ అదుపులేకుండా పోతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో జరుగుతున్న ఆక్రమణల్లో ఆంధ్రజ్యోతి పరిశీలనలో వెలుగుచూసినవి కొన్ని ఇలా ఉండగా.. వెలుగులోకి రాని ఉదంతాలెన్నో..?

- పెరుమాళ్లపల్లె పంచాయతీపరిధిలోని ఎస్సీనగర్‌లో సర్వేనెంబరు 331లో రూ.కోట్ల విలువచేసే విలువైన చెరువుకాల్వ భూమి ఆక్రమణకు గురైంది. దళవాయిచెరువు నుంచి ఎస్సీనగర్‌మీదుగా నీరు వచ్చే ఈపెద్దకాలువకు సంబంధించిన స్థలాన్ని ఓవ్యక్తి ఎక్స్‌కవేటర్‌తో చదునుచేసి మామిడి, టేకు వంటి మొక్కలు కూడా నాటేశారు. మొక్కలకు పక్క పొలంలోని బోరు ద్వారా డ్రిప్ కనెక్షన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసుకోవడం విశేషం. కాలువకు ఆనుకుని కొప్పరవాండ్లపల్లెకి సంబంధించి తాగునీటి బోరుకూడా ఉంది. దాదాపు అరెకరం పైగా ఆక్రమణలోకి వెళ్లింది.
- సి.గొల్లపల్లె పరిధిలో జనచైతన్య లేఅవుట్ సమీపంలోని కాలువ పోరంబోకు (పూటకాలువ) స్థలాన్ని కబ్జా చేసి పాట్లుగా మార్చేశారు. కాలువ పక్కనే గతంలో ఉపాధి హామీ పథకంలో నీటి గుంతలను తవ్వించారు. గ్రామపరిధిలోని ఓవ్యక్తి లేఅవుట్‌లో కొన్ని పాట్లను కొనుగోలు చేసి పక్కనే ఉన్న కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించారు. ఆనవాలు లేకుండా ఉపాధి గుంతలను మట్టితో పూడ్చేశారు.
- పైడిపల్లె చెరువు సమీపంలో రోడ్డుకు పక్కగా ఎస్టీలు తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారు. గుడిసెల వెనుక చెరువు స్థలంలో ఆక్రమణదారులు ముళ్లపొదలను ఎక్సవేటర్ సాయంతో తొలగించి పాగా వేసేందుకు సిద్ధమయ్యారు. ఎకరాపైగా స్థలాన్ని చదును చేసి చెరువును చెరబట్టారు. ఇదే గ్రామ పరిధిలో ఈశ్వరుని ఆలయం వెనుక పెద్ద కసింగడ్డను కొందరు రైతులు తొలగించి తమ పొల్లాల్లో కలిపేసుకున్నాు చేశారు. దాంతో కసింగడ్డ చిన్నకాలువగా మారింది.
- రామానుజపల్లె నుంచి సి.గొల్లపల్లె రోడ్డుమార్గంలో ప్రభుత్వ పాఠశాలకు వెనుకవైపున్న కాలువ పోరంబోకు స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారు. మల్లంగుంటకు వెళ్లే దారిలోని కాలువ స్థలంలోనూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.



→ పైడిపల్లెలో చదును చేసిన చెరువుస్థలం



ఎస్సీనగర్‌లో ఆక్రమణకు గురైన చెరువు కాలువ స్థలం



సి.గొల్లపల్లెలో కాలువ పోరంబోకు స్థలం ప్లాట్లుగా మార్పు

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీసీ నాయకులు

పాకాల, ఏప్రిల్ 11: మండలంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ భవన్ ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ భవనం, ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ ఎదుట జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు నివాళులు అర్పించారు. అంబేడ్కర్ భవనం అధ్యక్షుడు జి.ఆంజినేయులు, గౌరవాధ్యక్షుడు ఎన్.మొగిలప్ప, ఉపాధ్యక్షుడు నాగరాజ, ప్రధాన కార్యదర్శి ప్రకాశం, టీడీపీ నాయకులు బి.నాగరాజనాయడు, కె.సుధాకరయ్య, బి.ఈశ్వరచౌదరి, కాళప్ప, టిజె.ప్రవీణ్, ఫల్గుణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో ...

చంద్రగిరి, ఏప్రిల్ 11: చంద్రగిరిలోని టవర్ క్లాక్ వద్ద జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమితి అధ్యక్షుడు వెంకటముని మాట్లాడుతూ ఏపీలోని ఏదో ఒక యూనివర్శిటీకు జ్యోతిరావు పేరు పెట్టాలని కోరారు. కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీటీసీ బుజ్జీ, బీజేపీ నాయకులు తిలక్‌యాదవ్, నరేష్‌కుమార్ నాయుడు, రామ్మూర్తి, గోపాల్, సత్య, బాలసుబ్రమణ్యంఆచారి పాల్గొన్నారు.

టీడీపీకి ఆవిర్భావం నుంచీ బీసీల అండ



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలరెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 11: టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు అండగా ఉన్నారని పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. కేకేవీపురంలో గురువారం రాత్రి జరిగిన జయహో బీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జిల్లా నాయకులు చిన్నబాబు, జనార్దన చౌదరి, ఉమాపతి నాయుడు, నరసింహారెడ్డి, జేడీ జగన్, హరిప్రసాద్, ఢిల్లీనాథరెడ్డి, మండల నాయకులు గిరినాయుడు, సురేంద్రనాయుడు, గిరిధర్‌రెడ్డి, జయచంద్రనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిమోహన్, శివశంకర్, కృష్ణయ్య, శ్రావణ్, ప్రదీప్, భాస్కర్, ఉమాశంకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, రౌడీయిజాన్ని రూపుమాపుతాం..

తిరుపతి రూరల్, ఏప్రిల్11: చంద్రగిరి నియోజకవర్గంలో అధికార వైసీపీ పాలనలో గంజాయి విక్రయాలు, రౌడీయిజం తారాస్థాయికి చేరుకుని యువతని పెడదోవపట్టిస్తున్నాయని, టీడీపీ అధికారంలోకి వచ్చాక వీటిని రూపుమాపేందుకు సరైన ప్రణాళికలు సిద్ధం చేశామని టీడీపీ మహిళానేత పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్‌మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలో బుధవారం మహిళాశక్తికి అండగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ముస్లింలకు మజ్జిగ పంపిణీ


తిరుపతి(కొర్లగుంట), ఏప్రిల్ 11 : స్థానిక ఈద్గా మైదానంలో చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత అంజి ఆధ్వర్యంలో ముస్లింలకు మజ్జిగ పంపిణీ చేశారు. రంజాన్ సందర్భంగా 30 రోజులు ఉపవాసం ఉండి గురువారం ఈద్గా మైదానంలో ప్రార్థనలు ఆచరించడానికి వచ్చిన ముస్లింలు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా మజ్జిగ అందించారు.

యాదవ మహాసభ నేతల నివాళి

తిరుపతి(కొర్లగుంట), ఏప్రిల్ 11: జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అనిల్, దిలీప్, కుమార్, నవీన్, శీను, మోహన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

- టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్లకిరణ్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, మణికంఠ, ధరణికుమార్, విశ్వనాథం, సింగరబాబు, తేజేశ్వర్‌రెడ్డి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలేకు టీడీపీ-జనసేన నివాళి



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ-జనసేన నేతలు

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఎస్వీ మ్యూజిక్ కాలేజ్ సర్కిల్లో ఉన్న జ్యోతిరావ్ పూలే విగ్రహానికి టీడీపీ-జనసేన నేతలు ఘన నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పూలే అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీడీపీ నేత నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, బీసీ కార్పొరేషన్లను విడగొట్టి కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వని నాయకుడు సీఎం జగన్ అని విమర్శించారు.

ఎస్పీ కార్యాలయంలో..



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 : నగరంలోని ఎస్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్ నివాళి అర్పించారు. పూలే గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

హర్యానా మద్యం సీజ్ : ఒకరి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 : నగరంలో విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన హర్యానా మద్యం బాటిళ్లను సెబ్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అరెస్టు చేశారు. కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన సింగంశెట్టి సత్య వెంకటకృష్ణమూర్తి కొంతకాలంగా అక్రమ మద్యం విక్రయిస్తున్నాడు. సెబ్ సీఐ సుబ్బారెడ్డికి అందిన సమాచారం మేరకు ఎస్ఐ స్వామినాథన్ తన సిబ్బందితో కలిసి కొర్లగుంటలోని అతని ఇంట్లో సోదాలు చేశారు. విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన రూ 15,750 విలువ చేసే 25 బాటిళ్ల హర్యానా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వెంకటకృష్ణమూర్తిని అరెస్టు చేశారు.

ఒంటరి ఏనుగు విధ్వంసం



→ ఒంటరి ఏనుగు సంచారంతో టమోటా పంట ధ్వంసం

సోమల, ఏప్రిల్ 11: మండలంలోని చిన్నఉప్పరపల్లె పంచాయతీ వినాయకపురం వద్ద ఒంటరి ఏనుగు బుధవారం రాత్రి సంచరించినట్లు గ్రామస్తులు తెలిపారు. వారం క్రితం 16 ఏనుగుల గుంపు పత్రపల్లె, కొత్తూరు, బోనమంద, అన్నెమ్మగారిపల్లె ప్రాంతాల్లో సంచరించి రైతులకు కునుకు లేకుండా చేశాయి. ఈ క్రమంలోనే గుంపులోని ఓ ఏనుగు వినాయకపురం వద్ద సంచరించినట్లు రైతులు తెలిపారు.

టీడీపీలో చేరిన డాలర్స్ దివాకర్ రెడ్డి



చంద్రబాబుతో డాలర్స్ దివాకర్‌రెడ్డి, నాని , దశరథ నాయుడు తదితరులు

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతికి చెందిన ప్రముఖ రియల్టర్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా నిడుదవోలు వద్ద పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. చంద్రబాబు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దివాకర్‌రెడ్డి వెంట టీడీపీలో చేరిన వారిలో చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు చిన్ని, దూర్వాసులు రెడ్డి, మాజీ ఎంపీపీ సోదరుడు ఢిల్లీ, బాలశంకర్, చంద్ర, గాదంకి గురుమూర్తి, ప్రవీణ్‌రెడ్డి, మధు, రంజితరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానీ, టీడీపీ నేత వలపల దశరథ నాయుడులు పాల్గొన్నారు.

కూటమి గెలుపు కోసం కృషి: దివాకర్‌రెడ్డి

ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చడం వల్లే పార్టీలో చేరానన్నారు. చంద్రబాబు, నారా లోకేష్‌ల నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నందునే అనుచరులు, బంధుమిత్రులతో పార్టీలో చేరాన్నారు. టీడీపీతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానన్నారు. టీడీపీ అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానన్నారు.

చంద్రగిరి టీడీపీలో జోష్

తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన దివాకర్‌రెడ్డి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి చురుగ్గా పనిచేశారు. ఆ ఎన్నికల్లో చంద్రగిరి టికెట్ కోసం ప్రయత్నించినా దక్కలేదు. తర్వాత రాజకీయాలకు దూరమై రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడ్డారు. డాలర్స్ గ్రూప్ సంస్థలకు ఛైర్మన్ అయ్యారు. చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. చంద్రగిరిలో గణనీయంగా బంధువర్గం, విస్తృత పరిచయాలు ఉన్న ఈయనకు ప్రత్యేకించి రెడ్డి సామాజికవర్గంలో పట్టు ఉంది. చంద్రగిరి నుంచీ టీడీపీ టికెట్ ఆశించి ఇటీవల ప్రయత్నించారు. అయితే పులివర్తి నానీకి టికెట్ ప్రకటించేసిన నేపథ్యంలో నిరాశ చెందని దివాకర్‌రెడ్డి టీడీపీలోనే చేరి పార్టీ కోసం పనిచేయాలని నిశ్చయించుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థులు విజయశ్రీ, సుధీర్‌రెడ్డి

జగన్ అహంకారి: వరప్రసాదరావు

నాయుడుపేట/సూళ్లూరుపేట, ఏప్రిల్ 11: వైసీపీ అధినేత జగన్ అహంకారభావంతో వ్యవహరిస్తూ దళితులను అవమానపరుస్తున్నారని, అది తట్టుకోలేక పార్టీని వీడానని బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు తెలిపారు. గురువారం నాయుడుపేటలోని శ్రీనివాస కల్యాణ మండపంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల డాక్టర్ విజయశ్రీ పరిచయ కార్యక్రమం, కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాదరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం జగన్ ఆదేశించిన వెంటనే తాను ఎంపీ పదవికి రాజీనామా చేశానని, ఆ కృతజ్ఞత కూడా చూపించకుండా 2019లో తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినా ఆయనపై గౌరవంతో పోటీ చేసి గెలిచానన్నారు. అప్పటి నుంచి ఎన్నో అవమానాల పాలయ్యానని, సహించలేక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరానన్నారు. 23మంది దళిత ఎమ్మెల్యేలకు రెండోసారి టికెట్లు కేటాయించకుండా జగన్ కర్కశంగా వ్యవహరించారని విమర్శించారు. దేశానికి ప్రధాని మోదీ నాయకత్వం ఎంతో అవసరమన్నారు. తన పనితీరును గుర్తించిన బీజేపీ తిరుపతి ఎంపీ టికెట్‌ను కేటాయించిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, టీడీపీ ఎన్నికల పరిశీలకుడు దీపక్‌రెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, ఏఎంసీ మాజీ ఛైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, జనసేన నాయకులు ఉయ్యాల ప్రవీణ్, బీజేపీ నాయకులు జంపాల మాల్యాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు టీడీపీ నాయకుడు రఫీ నివాసాని వెళ్లిన వరప్రసాదరావు ముస్లిం మైనారిటీ నాయకులతో సమావేశమయ్యారు. అలాగే సూళ్లూరుపేటలోని బీజేపీ నేత వంకా రామాంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావును కలిసి ప్రచారం నిర్వహించాలని కోరారు.

టీటీడీ ఛైర్మన్‌గా కరుణాకర రెడ్డిని తొలగించండి

- ఈసీకి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఫిర్యాదు

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో తన పదవిని దుర్వినియోగం చేస్తున్న టీటీడీ బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని ఆ పదవి నుంచీ తక్షణం తొలగించాలని కోరుతూ తిరుపతి జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశారు. 2019లో తిరుపతి ఎమ్మెల్యేగా ఎన్నికైన కరుణాకర రెడ్డి 2023లో టీటీడీ పాలక మండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారని అందులో పేర్కొన్నారు. టీటీడీ ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని, సుమారుగా 24 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దాదాపుగా ఈ ఉద్యోగులందరూ తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లుగా వున్నారని వివరించారు. వీరు కాకుండా వెయ్యి కుటుంబాలు తిరుమలలో వ్యాపారాలు చేస్తున్నారని, వారి కుటుంబీకులు కూడా తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లుగా వున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు కరుణాకర్‌రెడ్డి లక్ష మంది ఓటర్లను ప్రభావితం చేయగల స్థితిలో వున్నారని పేర్కొన్నారు. తిరుపతిలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కరుణాకర రెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, ఆయనను వైసీపీ తన అభ్యర్థిగా ప్రకటించిందని సీఈవో దృష్టికి తెచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన కుమారుడికి అనుకూలించేలా టీటీడీ ఉద్యోగులకు దేవస్థానం నిధులతో ఇళ్ళ పట్టాలు, వేతనాల పెంపు వంటివి అమలు చేస్తున్నారని ఆరోపించారు. వాటితో పాటు తిరుపతిలో రోడ్ల నిర్మాణానికి కూడా రూ. 1500 కోట్ల టీటీడీ నిధులతో టెండర్లు పిలిచారని ఆరోపించారు. దేవస్థానం చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారని, తద్వారా ఓటర్లను ఆకర్షించేందుకు టీటీడీ ఛైర్మన్‌గా తన పదవిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుంచీ కరుణాకర రెడ్డి తన కుమారుడి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, అందులో భాగంగా దేవస్థానం ఉద్యోగుల కుటుంబాలను ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్‌గా ఆయన ఇంకా పదవిలో కొనసాగితే టీటీడీ ఉద్యోగులను, వారి కుటుంబాలను ప్రభావితం చేసే అవకాశాలు మరింత ఎక్కువగా వుంటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భక్తులను కూడా తన కుమారుడి ఎన్నికలకు విరాళాలిచ్చేలా ప్రభావితం చేస్తారన్న అనుమానం వ్యక్తం చేశారు. ఈ కారణాల దృష్ట్యా కరుణాకర రెడ్డిని తక్షణం టీటీడీ ఛైర్మన్ పదవి నుంచీ తొలగించాలని ఆయన కోరారు.అప్పుడే తిరుపతిలో ప్రజాస్వామ్యయుతంగా సక్రమంగా ఎన్నికలు జరుగుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అంశాలను పరిశీలించి తక్షణం అవసరమైన చర్యలు తీసుకుని ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని ఆయన సీఈవోను అభ్యర్థించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



భాకరాపేటలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

పాకాల, ఏప్రిల్ 11: రంజాన్ సందర్భంగా గురువారం స్థానిక కరీంతుల్లాబాద్ సమీపంలోని ఈద్గా, దామలచెరువు, మొగరాల, రమణయ్యగారిపల్లె ఈద్గాల వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. పేదలకు దానధర్మాలు చేశారు. మతపెద్దలు ఆధ్వర్యంలో నమాజు చేశారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, రంగన్నగారిగడ్డ, కోటబైలు, భాకరాపేట, దేవరకొండ గ్రామాలలో ముస్లింలు ఈద్గా మైదానాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గురువులు ఉపన్యసించారు. దానాధర్మాలు చేశారు.

రామచంద్రాపురం: గంగిరెడ్డిపల్లి, నెన్నూరు, బొప్పరాజుపల్లి గ్రామాల్లో మసీదుల్లో రంజాన్ వేడుకలు జరిగాయి. అన్నదానం నిర్వహించారు. దాదా సాహేబ్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరూరల్: మండలంలోని కేసీపేట ఉస్మానియా మసీదు ప్రాంగణంలోని ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా మతగురువు మహ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ విశిష్టతని వివరించారు. మహ్మద్ ఇస్మాయిల్, సాధిఖ్, ముబారక్, నౌషాద్, లియాఖత్‌ల తోపాటు ఎక్కువసంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



పాకాల, ఏప్రిల్ 11: మండలంలోని పలువురు వైసీపీ నాయకులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, కాపు సంఘం నాయకుడు బాలశంకర్, మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి, జింకలమిట్ట చంద్రశేఖర్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు వలపల ధశరథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం

చంద్రగిరి, ఏప్రిల్ 11: టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అన్నారు. చంద్రగిరి మండలంలోని ఐతేపల్లె, పనపాకం, ఎ.రంగంపేట గ్రామాల్లో గురువారం జరిగిన జయహో బీసీ సభల్లో ఆమె మాట్లాడారు. టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, పారిశ్రామికవేత్త ఏవీ రమణమూర్తి, మేడసాని కుమార్, చెంగల్రాయులు, విశ్వనాథం, వెంకటముని,రవి, ఉస్మాన్, మణియాదవ్, బెల్లంకొండ రమేష్ రాయల్, చెంగల్రాయాచారి, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ దీపాలంకరణలో పట్టాభి రామాలయం - వాల్మీకిపురంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్న అర్చకులు

పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- నేడు గజవాహన సేవ

వాల్మీకిపురం, ఏప్రిల్ 11: వాల్మీకిపురం పట్టణంలో వెలసిన పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు గురువారం టీటీడీ ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉదయం సుప్రభాతసేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ మండపంలో కలశ స్థాపన, హోమాది కార్యక్రమాలు పూర్తి చేశారు. అనంతరం సుదర్శన చక్రానికి పూజలు చేసి, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమాలు వైభవంగా సాగాయి. కార్యక్రమాలలో టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు,ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు కృష్ణప్రసాద్, కృష్ణరాజు, భాషికాచార్యులు, రామ్‌గోపాల్ బృందం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, స్నపనతిరుమంజనం, ఊంజల్‌సేవ, రాత్రికి గజవాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి.

కాణిపాక ఆలయంలో ముగ్గురు అధికారుల సస్పెన్షన్

ఐరాల(కాణిపాకం) ఏప్రిల్ 11: కాణిపాక వరసిద్ధుడి ఆలయంలో పదవీకాలం ముగిసి ఒకటిన్నర సంవత్సరమైనా జీతం ఇచ్చిన ఘటనలో ముగ్గురు అధికారులను గురువారం సస్పెండు చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారం దేవదాయ శాఖ కమిషనర్ దృష్టికి పోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఆలయంలో భజంత్రీగా పని చేస్తున్న వెంకటరత్నం 18 నెలల కిందట పదవీ విరమణ పొందాల్సి ఉంది. ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అతడు 18 నెలల పాటు ఉద్యోగంలో కొనసాగిన విషయం తెలిసిందే. దీనిపై మీడియాలో వార్తలు రావడం.. దేవదాయశాఖ కమిషనర్‌కు కొందరు ఫిర్యాదు చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ఆయన ముగ్గురు ఆలయ అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. పదవీ విరమణ గడువు తర్వాత కూడా జీతం తీసుకున్న వెంకటరత్నం నుంచి నగదును ఆలయానికి జమ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

తిరుపతి

కందిపప్పు హుష్‌కాకి

రేషన్ సరుకుల్లో ఎనిమిది నెలలుగా కానరాని వైనం


ఎండీయూ వాహనంలో బియ్యం, చక్కెర

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 : జగన్ సర్కారులో రేషన్ సరుకులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం తప్ప రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులకు ఉచితంగా ఏమీ ఇవ్వడంలేదు. 2014 సంవత్సరానికి ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో బియ్యంతో పాటు కిరోసిన్, చక్కెర, పామోలిన్, గోధుమ పిండి, కారం పొడి, పసుపు, ఉప్పు ఇలా తొమ్మిది రకాల వస్తువులు ఇచ్చేవారు. ఆరేడు నెలలుగా బియ్యం, చక్కెర, అప్పుడప్పుడూ గోధుమ, రాగి పిండి మాత్రమే పంపిణీ చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా 45 శాతం కార్డుదారులకు కందిపప్పు ఇవ్వడంలేదు. కార్డుదారులకు రాయితీపై కిలో రూ.67 వంతున ఇవ్వాల్సి ఉంది. ఇవ్వకపోవడంతో ప్రజలు బయట రూ.160 పెట్టి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కిలోకు దాదాపు రూ.83 నుంచి 84 అధికంగా పెట్టాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. ఈ నెలలోనూ బియ్యం, చక్కెర మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే అదనుగా మార్కెట్లో కందిపప్పు ధర రోజురోజుకూ పెరిగిపోతోంది. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కార్డుదారులు కోరుతున్నారు.

'గీతాంజలి మళ్లీ వచ్చింది'కి మంచి టాక్ వచ్చింది


ఆలయం వద్ద చిత్ర బృందం

తిరుమల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామి దయతో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సినిమాకు మంచి టాక్ వచ్చిందని హీరోయిన్ అంజలి, హీరో శ్రీనివాస్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చిత్రం గురువారం విడుదలైన సందర్భంగా వారు చిత్ర దర్శకుడు శివ తుర్లపాటి, రచయిత కోనా వెంకట్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణతో కలిసి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ తమ సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని కోరారు. శివ వంటి దర్శకులు మరి కొంతమంది సినీ పరిశ్రమలోకి రావాలని కోనా వెంకట్ ఆకాంక్షించారు. కాగా, ఆలయం ముందు వారితో కలిసి అభిమానులు సెల్ఫీ తీసుకున్నారు.

బడుగు వర్గాల ఆశాజ్యోతి పూలే


పూలేకు నివాళి అర్పిస్తున్న జేసీ ధ్యానచంద్ర

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డీఆర్వో పెంచలకిషోర్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని నగరంలోని బాలాజీకాలనీ సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జిల్లా అధికారులు భాస్కర్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..


పూలేకు నివాళి అర్పిస్తున్న కత్తి నరసింహారెడ్డి తదితరులు

తిరుపతి(విద్య): రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు అధ్యక్షతన పూలే జయంతి కార్యక్రమం ఎస్టీయూ భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ నరసింహారెడ్డి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని పూలేకు నివాళులర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

తిరుపతి(ఉపాధ్యాయనగర్): బీజేపీ నాయకులు బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలేవేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మునిసుబ్రహ్మణ్యం, జల్లి మధుసూదన్, పొనగంటి భాస్కర్, గుండాల గోపీనాథ్‌రెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..


పూలేకు నివాళులర్పిస్తున్న అధికారులు

తిరుపతి (ఆటోనగర్): సదరన్ డిస్కం కార్యాలయ ప్రాంగణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్పొరేట్ కార్యాలయంలో పూలే చిత్రపటం పెట్టి పుష్పాంజలి ఘటించారు. సమాజంలో అసమానతలు తొలగిపోవాలని 175 ఏళ్ల క్రితమే బీజం వేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతీరావు పూలే అని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంలు చంద్రశేఖర్ రెడ్డి, గోపాలకృష్ణ, చంద్రశేఖర్‌రావు, సురేంద్రరావు, యూనియన్ నేత వేణు పాల్గొన్నారు.

భువనేశ్వరి ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ శిరీష

తిరుపతి(కొర్లగుంట), ఏప్రిల్ 11: కొర్లగుంట డీబీఆర్ రోడ్డులో ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను గురువారం మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. నిర్వాహకుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ పాతికేళ్లుగా ఈ ప్రాంతంలో ఎగ్జిబిషన్ నడుపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నామన్నారు. ఏటా సరికొత్త రూపకల్పనలతో వీక్షకులను అలరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 200 అడుగుల పొడవుతో చేప రూపాన్ని ఆవిష్కరించామని, వందస్టాల్స్, 40 అవెంజర్స్ షోలు, చిన్ని పిల్లలకు వినోదం పండించే ప్రత్యేకతలున్నాయని వివరించారు. మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని, ప్రవేశ రుసుం రూ.50చెల్లించాలని, 60రోజులు కొనసాగుతుందని, సాయంత్రం 5నుంచి రాత్రి10గంటల వరకు ఉంటుందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భగవద్గీత శ్లోక, భావాలపై పరీక్షలు


మాట్లాడుతున్న అవధాని మేడసాని మోహన్

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11: భగవద్గీత శ్లోక, భావాలలో డిగ్రీ విద్యార్థులకు రాత పరీక్ష పోటీలు నిర్వహిస్తున్నట్లు జాతీయ గీత ప్రచార సమితి అధ్యక్షుడు డాక్టర్ మేడసాని మోహన్, వ్యవస్థాపకుడు రాజబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వారు ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ సెప్టెంబరులో కృష్ణతేజ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల వేదిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆధ్యాత్మిక గ్రంథంతోపాటు ప్రథమబహుమతిగా రూ.18వేలు, ద్వితీయ రూ.15,003, తృతీయ రూ. 12,006వేలు, మరో 15 మందికి రూ.2,013చొప్పున నగదు బహుమతి అందజేస్తామని వెల్లడించారు. తిరుపతి, పరిసర ప్రాంతాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులు రూ.108 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949305107ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్‌చౌదరి, ప్రధాన కార్యదర్శి పి.ధర్మాచారి, పి.బాబురాజేంద్ర ప్రసాద్, జయచంద్ర, వై.అంకమనాయుడు, జయరాజు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కస్తూరీబా గాంధీ జయంతి

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11: గాంధీ రోడ్డులోని కస్తూరీబా గాంధీ కేంద్ర ట్రస్టు చైర్మన్ పీసీ రాయలు ఆధ్వర్యంలో గురువారం కస్తూరీబా గాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


కస్తూరీబా గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పీసీ రాయలు

రుయా ఆవరణలో అగ్ని ప్రమాదం

- బయో వ్యర్థాలకు నిప్పు
- పొగ కమ్ముకోవడంతో రోగుల అవస్థలు



కాలుతున్న బయో వ్యర్థాలు (ఇన్‌సెట్లో) మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 11: రుయా ఆస్పత్రి ఆవరణలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెద్దఎత్తున పొగ కమ్ముకోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారు. టీబీ వార్డు పక్కనే చెత్తాచెదారంతోపాటు బయో వ్యర్థాలను నిల్వ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వ్యాపించి, బయో వ్యర్థాలకు అంటుకున్నాయి. దీంతో ఆస్పత్రి ఆవరణలో దట్టమైన పొగలు అలముకున్నాయి. దుర్వాసన వ్యాపించింది. ఓ వైపు ఊపిరి అందనివ్వని పొగ, మరోవైపు ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో రోగులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఆస్పత్రి అధికారులు విషయాన్ని అగ్నిమాపక శాఖాధికారులకు తెలియజేయడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. చెత్తను ఆస్పత్రి ఆవణలో డంప్ చేయడం ప్రమాదమని తెలిసినా పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు వినిపించాయి. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రూ.కోట్లు పెట్టి కొన్నారు..మూలన పడేశారు


ఎంఎం వార్డు మిద్దెపైన..


ఎఫ్ఎం వార్డు మిద్దెమీద పడేసిన ఖరీదైన పడకలు, పరికరాలు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 11 : కొవిడ్ సమయంలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు రుయాస్పత్రిలో రూ.కోట్లు ఖర్చు పెట్టి వైద్య పరికరాలను, పడకలను, యంత్రాలను కొనుగోలు చేశారు. వాటిలో చాలావరకు వాడకనే మూలపడేయడం విమర్శలకు తావిస్తోంది. దాదాపు రూ.3 కోట్లకు పైగా విలువైన వైద్య పరికరాలను, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను, అధునాతన పడకలను, మందులను కొనుగోలు చేశారు. ఇందులో 20 శాతం కూడా వినియోగించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం వాటిని ఆస్పత్రిలోని పలు వార్డుల ముందు, చీకటి గదుల్లో పడేసి కాలగర్భంలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. అనేక వార్డుల్లో ఇప్పటికీ పడకలు, సెలాను స్టాండ్లు, వీల్‌చైర్లు, స్ట్రెచ్చ ర్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కొవిడ్ సమయంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఆ దిశగా అధికారులు ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


అత్యవసర విభాగం పక్కన మూలన పడేసిన ఖరీదైన వైద్య పరికరాలు


ఎంఎం వార్డులోని అండర్ గ్రౌండ్‌లో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్

సొంత నిధులతో మసీదులను ఆధునికీకరిస్తా

వైసీపీ ప్రభుత్వం తిరుపతికి ఏమిచ్చింది? - రంజాన్ వేడుకల్లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు


ఈద్గా మైదానంలో ప్రార్థనలో పాల్గొన్న ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి) : తిరుపతిలో తన సొంత నిధులతో మసీదులను ఆధునికీకరిస్తానని, వివాదంలో ఉన్న ఈద్గా స్థలంపై అడ్డంకులు తొలగించి ప్రార్థనలకు అనువుగా తయారు చేస్తానని టీడీపీ, బీజేపీ బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈద్‌ముబారక్ అంటూ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరులో మసీదులన్నీ సొంత నిధులతో ఆధునికీకరించానని, వాటికి నిరంతరం నీటి సౌకర్యం కల్పించానని అన్నారు. కబ్జాదారుల నుంచి ఈద్గా స్థలాలను కాపాడి, అందుబాటులోకి తెచ్చానన్నారు. దాన గుణానికి ఇస్లాం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఇక్రుల్లా, అహ్మద్ హుస్సేన్, కోడూరు బాలసుబ్రమణ్యం, దంపూరి భాస్కర్ యాదవ్, చినబాబు, జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్, రాజారెడ్డి పాల్గొన్నారు. దీనికి ముందు ఎస్వీఎస్ కాలేజీ గ్రౌండ్, బాబు జగజ్జీవన్ రామ్ పార్కులలో వాకర్స్‌తో కలిసి ఆరణి శ్రీనివాసులు నడుస్తూ, తనను గెలిపించాలని కోరారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో తిరుపతికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఒక్క రూపాయి కూడా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తీసుకురాలేదని ఆరోపించారు. తనను గెలిపిస్తే తిరుపతిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు కూటమి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, పాటకం వెంకటేష్, రాజా రెడ్డి, పెరుమాళ్ మధు పాల్గొన్నారు.


వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న కూటమి నేతలు

సూర్య, చంద్రప్రభలపై సీతారాముడు

నేడు రథోత్సవం





తిరుపతి(కల్చరల్) ఏప్రిల్ 11: కోదండరామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10 నుంచి 11.30 వరకు సీతాలక్ష్మణ సమేత శ్రీరాముల వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8.30 వరకు కోదండరాముడు చంద్రప్రభ వాహనంపై మాడవీధులలో విహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్, చిన్నజీయర్ స్వాములు, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ప్రధాన అర్చకుడు ఆనందకుమార్ దీక్షితులు, కంకణబట్టార్ సీతారామాచార్యులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో, రామచంద్ర పుష్కరిణి వేదిక వద్ద నిర్వహించిన సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి. కాగా, శుక్రవారం జరిగే రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా ధర్మకర్త పంతులుగారి రామనాథన్ గొడుగుకు పూజలు నిర్వహించి, ఆలయ మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. భక్తుల జై శ్రీరామ్ నినాదాల మధ్య బంగారు గొడుగును రథానికి అలంకరించారు. ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు స్వామి వారి తేరు, రాత్రి 7నుంచి 8.30 గంటల వరకు అశ్వవాహనసేవ ఉంటాయి.

అమ్మవారి సేవలో ముఖేష్‌కుమార్ మీనా

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11: రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్‌కుమార్ మీనా దంపతులు గురువారం సాయంత్రం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకు ముందు తిరుపతికి చేరుకున్న ఆయనకు పద్మావతి గెస్ట్‌హౌస్ వద్ద కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ స్వాగతం పలికారు. ఎన్నికల ఏర్పాట్లపై కాసేపు సమీక్షించారు. అమ్మవారి దర్శనానంతరం ముఖేష్‌కుమార్ మీనా దంపతులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరుపతికి చేరుకుని పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించనున్నారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. మధ్యాహ్నం పర్యటన ముగించుకుని విజయవాడకు వెళతారు.


తిరుపతి పద్మావతి అతిథిగృహం వద్ద ముఖేష్‌కుమార్ మీనాకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ, కమిషనర్

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.53 కోట్లు

తిరుమల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.53 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం లెక్కించి గురువారం ఉదయం ప్రకటించింది. ఇక, బుధవారం 65,570 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 24,446 మంది తలనీలాలు సమర్పించారు.

టీటీడీ ఈవో పదవికి ధర్మారెడ్డి అనర్హుడు : బీజేపీ

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11 : ధర్మారెడ్డి టీటీడీ ఈవో పదవికి అనర్హుడని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వరప్రసాద్ విమర్శించారు. తమ పార్టీ నేత భానుప్రకాష్‌రెడ్డిపై అనుకూల పత్రికలో బురదచల్లే రాతలు రాయించడం మానేసి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ మున్సిపల్ స్థాయి అధికారి అని చూడకుండా ధర్మారెడ్డిని టీటీడీ ఈవోగా నియమించడం దుర్మార్గమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు లెక్కలేనన్ని పర్యాయాలు ప్రోటోకాల్ దర్శనాలు కేటాయించడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. కేంద్రంలో మోదీ నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం రాగానే ఈవో అవినీతిపై విచారణకు పట్టుబడతామని తెలిపారు. తిరుపతిలో రోడ్ల పేరుతో ఎమ్మెల్యే, ఆయన తనయుడు పెద్దయెత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో సుబ్బుయాదవ్, భాస్కర్, దేవ, నాగముని పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘన జరగరాదు : జేసీ

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11 : గ్రామ, వార్డు స్థాయిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగరాదని జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికలపై జిల్లా అధికారులతో జేసీ టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. శుక్రవారం జరిగే ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పక్కాగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఇంకా బ్యానర్లు, పోస్టర్లు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెంచలకిషోర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి(విద్య), ఏప్రిల్ 11: గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాల్లో తిరుపతిలోని విజయవాడ నారాయణ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ విద్యాసంస్థల డైరెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం ప్రకటించిన గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు 30 మంది తదుపరి దశకు ఎంపికయ్యారని వెల్లడించారు. ఎంపికైన ఏఎన్ కీర్తి, వి.రేష్మ, జి. సాంబిరెడ్డి, జి.వెంకటేష్‌లను తిరుమల బైపాస్ రోడ్డులోని విజయవాడ నారాయణ విద్యాసంస్థలోజరిగిన కార్యక్రమంలో ఆయన అభినందించారు.

పలు కేసుల్లో ముద్దాయి అరెస్టు: నగల స్వాధీనం


పోలీసుల అదుపులో మణి, స్వాధీనం చేసుకున్న నగలు

తిరుపతి (నేరవిభాగం), ఏప్రిల్ 11 : నగరంలోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన వ్యక్తిని గురువారం ఎమ్మార్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.2.20 లక్షల విలువైన రూ.109 గ్రాముల బంగారు నగలు, 109 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాల మేరకు.. తిరుపతి జీవకోన, నవజీవన్ కాలనీకి చెందిన మణి కొన్ని రోజులుగా దొంగతనాలు చేస్తున్నాడు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎమ్మార్‌పల్లి సీఐ తమీమ్ అహ్మద్ తమ బృందంతో కలసి విచారణ చేపట్టారు. చంద్రగిరి-రేణిగుంట బైపాస్ రోడ్డులోని ఓటేరు గ్రామం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మణిని పట్టుకుని విచారించారు. చోరీలకు పాల్పడినట్లు అంగీకరించడంతో అరెస్టు చేసి, అతని నుంచి బంగారు నగలు, వెండి వస్తువులు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన సీఐ తమీమ్ అహ్మద్, సిబ్బంది ఆరీఫ్, సురేష్, సుధీర్‌లకు ఎస్పీ రివార్డులు ప్రకటించారు. అతనిపై ఇప్పటికే నగరంలోని పలు స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయి.

పోలింగ్ కేంద్రాల తనిఖీ


పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న డీఎస్పీ, సీఐ

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 : నగరంలోని అశోక్‌నగర్, దేవేంద్ర థియేటర్, కొర్లగుంట, అబ్బన్నకాలనీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ సురేంద్ర రెడ్డి, సీఐ మహేశ్వరరెడ్డి గురువారం తనిఖీ చేశారు. బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ఆరా తీశారు. సమస్యాత్మక కేంద్రాల రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సీఐని ఆదేశించారు. రీపోలింగ్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రానికి త్వరలో స్వర్ణయుగం: పాశిం



తిన్నెలపూడి రోడ్‌షోలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

కోట, ఏప్రిల్ 11: రాష్ట్రానికి మరో కొద్దిరోజుల్లో స్వర్ణయుగం రానున్నదని గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని తిన్నెలపూడి, తిమ్మనాయుడుపాళెం, వెంకన్నపాళెం గ్రామాల్లో గురువారం టీడీపీ ఎన్నికల ప్రచారం జరిగింది. తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు గుండవరం సుష్మారెడ్డి, పురిణి శ్రీనివాసులు, టీడీపీ కార్యదర్శి మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మర్రి నాగభూషణం, వెంకనపాళెం సర్పంచు మధు యాదవ్ ఆధ్వర్యంలో పాశిం సునీల్‌కుమార్‌కు పూలతో స్వాగతం పలికి, గుమ్మడికాయలు కొట్టి హారతులు పట్టారు. ఆయా గ్రామాల్లో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం రాష్ట్రం అంధకారంలో ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే స్వర్ణాంధ్రగా మారుతుందని చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్వోత్తమరెడ్డి, జలీల్ అహ్మద్, తీగల సురేష్‌బాబు, వాకా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రజనమ్మ, పలగాటి భాస్కర్‌రెడ్డి, కోటేశ్వరప్రసాద్, పోలయ్య, అనిల్, రాధాకృష్ణారెడ్డి, శ్రీహరి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం



సమావేశంలో మాట్లాడుతున్న కందమూడి శివకుమార్

పెళ్లకూరు, ఏప్రిల్ 11: టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుందని ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాళ్వాయిపాడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య అధ్యక్షతన జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాటి ఎన్టీఆర్ నుంచి చంద్రబాబునాయుడు వరకు బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చారని అన్నారు. బీసీల అభ్యున్నతికి పాటుపడే టీడీపీకి మద్దతు పలకాలని కోరారు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు గంగాబత్తిన రామకృష్ణ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే చంద్రబాబు పయనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పేరం రమేష్‌నాయుడు, పేరం మధుసూదన్‌నాయుడు, దామెర ప్రసాద్‌నాయుడు, కేవీ నాయుడు, ఆరూరు రమణయ్య, గంగాబత్తిన శ్రీనివాసులు, పాలచ్చూరు సుబ్బరామయ్య, మస్తాన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, సిద్దులయ్య నాయుడు, తాళ్ల యుగందర్, కిలారి గోపీ, బాలయ్య, భాస్కర్, చలపతి, సుధాకర్‌రెడ్డి, గంగాబత్తిన తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఆర్టీసీ బస్టాండు వద్ద స్థానికులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రహీం రెడ్డి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11: ఎన్నికల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రహీం రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రద్దీ ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండు, షార్ వై జంక్షన్, షార్ బస్టాండు తదితర ప్రాంతాల్లో ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, ఇక్కడ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలు, మోటారు సైకిళ్లపై వెళ్లే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ అడిగితే వారి వివరాలు తెలుసుకొని ఎక్కించుకోవాలన్నారు. కొందరు అక్రమ నగదు, మద్యం వంటివి బ్యాగుల్లో పెట్టుకుని తరలిస్తూ లిఫ్ట్ అడుగుతారని, అటువంటి వారిని వాహనాల్లో ఎక్కించుకోకూడదని సూచించారు.

కోడ్ ఉల్లంఘన జరగరాదు: జేసీ

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 11: గ్రామ, వార్డు స్థాయిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగరాదని జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికలపై జిల్లా అధికారులతో జేసీ టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. గ్రామాల్లో ఇంకా బ్యానర్లు, పోస్టర్లు ఉంటే తొలగించాలని ఆదేశించారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

కోట, ఏప్రిల్ 11: విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి చెందిన ఘటన కోట మండలం విద్యానగర్ గాంధీబొమ్మ సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు... వాకాడు మండలం సిద్దిగుంటపాళెంకు చెందిన ఫరూక్(22) విద్యానగర్‌లోని ఓ చికెన్ స్టాల్‌లో పని చేస్తున్నారు. గురువారం కోళ్లను బ్రాయిలర్‌లో వేసి శుభ్రం చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

త్రివిక్రమ అలంకారంలో బాలాంజనేయస్వామి



సూళ్లూరు పేట, ఏప్రిల్ 11: పట్టణంలోని బాలాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీరామ నవమి వసంతోత్సవాల్లో భాగంగా గురువారం త్రివిక్రమ అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు చేశారు. అదేవిధంగా బ్రాహ్మణ వీధిలోని సీతారాముల దేవస్థానంలో వసంత నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి. శ్రీరాముడు వరాహమూర్తిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి మూలవిరాట్‌కు పుష్పాలంకరణ చేసి పూజలు చేశారు.





పచ్చారు చేను వద్ద గోతులమయంగా ఉన్న రహదారి - అక్కసముద్రం కల్వర్టు వద్ద రాళ్లు తేలిన రోడ్డు

రోడ్డు విస్తరణ పూర్తయ్యేదెన్నడో?

రాళ్లు తేలిన రోడ్డు ● దుమ్ము, రాళ్లలో నరకంగా మారిన ప్రయాణం ● ప్రజలకు తప్పని తిప్పలు

బాలాయపల్లి, ఏప్రిల్, 11: గూడూరు - వెంకటగిరి రోడ్డు విస్తరణ పనులు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. రెండేళ్ల కిందట రూ.40 కోట్లతో విస్తరణ పనులు చేపట్టేందుకు ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. బాలాయపల్లి నుంచి నిండలి రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణం, వెంగమాంబపురం, మాటుమడుగు, అంబలపూడి గ్రామాల వద్ద సిమెంటు రోడ్డు పనులు చేపట్టారు. అదేవిధంగా ఈ మార్గంలో ఉన్న 30 కల్వర్టుల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. అమ్మపాళెం సమీపంలో కొంతదూరం రోడ్డుకి ఇరువైపులా మట్టి తీసి వెట్‌మిక్స్ నెరిపి తారు వేయకుండా వదిలి వేశారు. దీంతో ఈ మార్గంలోని కల్వర్టులు, రోడ్డు విస్తరణ కోసం వెట్ మిక్స్ నెరిపిన చోట రాళ్లు తేలి ప్రయాణం నరకంగా మారింది. అంతేకాకుండా వెంకటగిరి - గూడూరు మార్గంలో ప్రయాణించాలంటే గోతులమయంగా ఉన్న రోడ్లతో నరకం కనిపిస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేయాలన్నా ఎక్కడ ఏ గోతిలో పడి ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిండలి రోడ్డు సమీపాన ఉన్న నేరేడు కాలువ వంతెన లోలెవల్ నుంచి హైలెవల్ పెంచేందుకు రూ.4.75 కోట్లతో పనులు చేపట్టేందుకు డైవర్షన్ ఏర్పాటు చేశారు. ఆ తరువాత వంతెన పనులు చేపట్టకుండా ఆపేశారు. దీంతో వాహనదారులు ప్రమాదకరంగా ఉన్న వంతెన మీదనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థులు విజయశ్రీ, సుధీర్‌రెడ్డి

జగన్ అహంకారి: వరప్రసాదరావు

నాయుడుపేట/సూళ్లూరుపేట, ఏప్రిల్ 11: వైసీపీ అధినేత జగన్ అహంకారభావంతో వ్యవహరిస్తూ దళితులను అవమానపరుస్తున్నారని, అది తట్టుకోలేక పార్టీని వీడానని బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు తెలిపారు. గురువారం నాయుడుపేటలోని శ్రీనివాస కల్యాణ మండపంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల డాక్టర్ విజయశ్రీ పరిచయ కార్యక్రమం, కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాదరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం జగన్ ఆదేశించిన వెంటనే తాను ఎంపీ పదవికి రాజీనామా చేశానని, ఆ కృతజ్ఞత కూడా చూపించకుండా 2019లో తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినా ఆయనపై గౌరవంతో పోటీ చేసి గెలిచానన్నారు. అప్పటి నుంచి ఎన్నో అవమానాల పాలయ్యానని, సహించలేక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరానన్నారు. 23మంది దళిత ఎమ్మెల్యేలకు రెండోసారి టికెట్లు కేటాయించకుండా జగన్ కర్కశంగా వ్యవహరించారని విమర్శించారు. దేశానికి ప్రధాని మోదీ నాయకత్వం ఎంతో అవసరమన్నారు. తన పనితీరును గుర్తించిన బీజేపీ తిరుపతి ఎంపీ టికెట్‌ను కేటాయించిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పని చేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణరెడ్డి, టీడీపీ ఎన్నికల పరిశీలకుడు దీపక్‌రెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, ఏఎంసీ మాజీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, జనసేన నాయకులు ఉయ్యాల ప్రవీణ్, బీజేపీ నాయకులు జంపాల మాల్యాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు టీడీపీ నాయకుడు రఫీ నివాసాని వెళ్లిన వరప్రసాదరావు ముస్లిం మైనారిటీ నాయకులతో సమావేశమయ్యారు. అలాగే సూళ్లూరుపేటలోని బీజేపీ నేత వంకా రామాంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావును కలిసి ప్రచారం నిర్వహించాలని కోరారు.

టీటీడీ ఛైర్మన్‌గా కరుణాకర రెడ్డిని తొలగించండి

ఈసీకి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఫిర్యాదు

తిరుపతి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో తన పదవిని దుర్వినియోగం చేస్తున్న టీటీడీ బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని ఆ పదవి నుంచీ తక్షణం తొలగించాలని కోరుతూ తిరుపతి జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశారు. 2019లో తిరుపతి ఎమ్మెల్యేగా ఎన్నికైన కరుణాకర రెడ్డి 2023లో టీటీడీ పాలక మండలి ఛైర్మన్‌గా నియమితులయ్యారని అందులో పేర్కొన్నారు. టీటీడీ ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమని, సుమారుగా 24 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దాదాపుగా ఈ ఉద్యోగులందరూ తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లుగా వున్నారని వివరించారు. వీరు కాకుండా వెయ్యి కుటుంబాలు తిరుమలలో వ్యాపారాలు చేస్తున్నారని, వారి కుటుంబీకులు కూడా తిరుపతి నియోజకవర్గంలో ఓటర్లుగా వున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు కరుణాకర్‌రెడ్డి లక్ష మంది ఓటర్లను ప్రభావితం చేయగల స్థితిలో వున్నారని పేర్కొన్నారు. తిరుపతిలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కరుణాకర రెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, ఆయనను వైసీపీ తన అభ్యర్థిగా ప్రకటించిందని సీఈవో దృష్టికి తెచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన కుమారుడికి అనుకూలించేలా టీటీడీ ఉద్యోగులకు దేవస్థానం నిధులతో ఇళ్ళ పట్టాలు, వేతనాల పెంపు వంటివి అమలు చేస్తున్నారని ఆరోపించారు. వాటితో పాటు తిరుపతిలో రోడ్ల నిర్మాణానికి కూడా రూ. 1500 కోట్ల టీటీడీ నిధులతో టెండర్లు పిలిచారని ఆరోపించారు. దేవస్థానం చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారని, తద్వారా ఓటర్లను ఆకర్షించేందుకు టీటీడీ ఛైర్మన్‌గా తన పదవిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుంచీ కరుణాకర రెడ్డి తన కుమారుడి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, అందులో భాగంగా దేవస్థానం ఉద్యోగుల కుటుంబాలను ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. టీటీడీ ఛైర్మన్‌గా ఆయన ఇంకా పదవిలో కొనసాగితే టీటీడీ ఉద్యోగులను, వారి కుటుంబాలను ప్రభావితం చేసే అవకాశాలు మరింత ఎక్కువగా వుంటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భక్తులను కూడా తన కుమారుడి ఎన్నికలకు విరాళాలిచ్చేలా ప్రభావితం చేస్తారన్న అనుమానం వ్యక్తం చేశారు. ఈ కారణాల దృష్ట్యా కరుణాకర రెడ్డిని తక్షణం టీటీడీ ఛైర్మన్ పదవి నుంచీ తొలగించాలని ఆయన కోరారు.అప్పుడే తిరుపతిలో ప్రజాస్వామ్యయుతంగా సక్రమంగా ఎన్నికలు జరుగుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అంశాలను పరిశీలించి తక్షణం అవసరమైన చర్యలు తీసుకుని ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని ఆయన సీఈవోను అభ్యర్థించారు.

సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు టీడీపీ: నెలవల

ఓజిలి, ఏప్రిల్ 11: తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు అని సూళ్లూరుపేట ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఓజిలి మండలం గ్రద్దగుంట పంచాయతీలో ఆ పార్టీ మండల కన్వీనర్ గుజలపూడి విజయ్‌కుమార్‌నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థిని విజయశ్రీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామదేవతకు పూజలు చేశారు. అనంతరం పంచాయతీ పరిధిలోని గ్రద్దగుంట, గొల్లపాళెం, పాపిరెడ్డికండ్రిగ, శ్రీనివాసపురం, జోష్యులవారికండ్రిగ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో చిన్నాభిన్నం అయిపోయిందని, దోపిడీ, దాడులు రాజ్యమేలుతూ అభివృద్ధి మచ్చుకైనా కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడం మనందరి తక్షణ కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి నిరంజన్, సత్యవరప్రసాద్‌రావు, రాజేష్, శ్రీనివాసులు, మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు.

వెంకటగిరిని అభివృద్ధి పథంలో నడిపిస్తా: లక్ష్మీసాయిప్రియ



రచ్చబండలో మాట్లాడుతున్న లక్ష్మీసాయిప్రియ

వెంకటగిరి, ఏప్రిల్ 11: వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ అన్నారు. గురువారం ఆమె వెంకటగిరి మండలం సిద్దవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం గ్రామంలో రచ్చబండ నిర్వహించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడ్డ వెంకటగిరిని ముందుకు నడిపించడానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తానని చెప్పారు. బెల్ కర్మాగారాన్ని మన్నవరం ప్రాంతానికి వచ్చేలా కృషి చేస్తామని, తద్వారా వందలాది చిన్నతరహా పరిశ్రమలు యువతకు ఉపాధి అవకాలు లభిస్తాయన్నారు. రచ్చబండలో తెలుసుకొన్న సమస్యలను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఆచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గంగోటి నాగేశ్వరావు, చంద్రమౌళిరెడ్డి, సత్యనారాయణ, మునిరత్నం, వెంకటేశ్వర్లు, శివనారాయణ, మురళి, కోటి, పెంచలయ్య, చంగలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో రాష్ట్రాభివృద్ధి



టీసీ అగ్రహారంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

వడమాలపేట, ఏప్రిల్ 11: చంద్రబాబుతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి, యూనిట్ ఇన్‌చార్జి ధనంజయులు నాయుడు చెప్పారు. గురువారం టీసీ అగ్రహారం పంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో గురించి వివరిస్తూ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు అభివృద్ధి జరగాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జానా వెంకటయ్య, హేమావతి, లక్ష్మీప్రసన్న, రవిరెడ్డి, దాము ముదిరాజ్, దాముయాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, దాముయాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటేశ్వరరావ్, మహేష్, బాలకృష్ణ, రాధాకృష్ణ, రవి, హేమాద్రి, శ్యామయ్య, వెంకటేష్, సతీష్, రామూర్తినాయుడు, కుమార్, చందు, కృష్ణారెడ్డి, హరి, బాలరామిరెడ్డి, వెంకటాద్రి, ధనంజయరెడ్డి, పొన్నారాజు రవి నాయుడు, శివ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పూలే ఆశయాల సాధన



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11: జ్యోతీరావ్ పూలే ఆశయాలను సాధించేది టీడీపీ మాత్రమేనని ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి అన్నారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ యుగంధర్, నాయకులు అశోక్, ఏలుమలైరెడ్డి, లక్ష్మీపతి, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

వడమాలపేట: జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు జయంత్, డేవిడ్, రమేష్, ప్రభాకర్, గణేష్, సుబ్రహ్మణ్యం, శంకర్, వెంకటస్వామి, గురువయ్య, నాని పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11: మున్సిపల్ పరిధిలోని 41 కేంద్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డితో కలిసి మౌలిక వసతులపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు. ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఆయన వెంట ఎన్నికల సెక్టార్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, టీపీవో వీఎల్ఎన్ మూర్తి, ఏఈలు మనోహర్, కార్తికేయ, హేమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీ మాస్టర్ మృతి

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11: రోడ్డు ప్రమాదంలో టీ మాస్టర్ మృతి చెందిన సంఘటన పుత్తూరులో జరిగింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు... నగరి పట్టణానికి చెందిన మాణిక్యం(45) పుత్తూరులోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా ఉన్న ఒక టీ దుకాణంలో మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై నగరికి బయలుదేరాడు. మండల పరిధిలోని కైలాసపురం వద్దకు చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాణిక్యంను స్థానికులు 108 వాహనం ద్వారా నగరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మాణిక్యం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైసీపీని తరిమికొట్టండి: భానుప్రకాష్



వైసీపీ నాయకులకు టీడీపీ కండువా కప్పుతున్న భానుప్రకాష్

నగరి ఏప్రిల్ 11: వైసీపీని తరిమికొట్టాలని నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. నగరి పట్టణంలోని సత్రవాడలో గురువారం జరిగిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలను నిలువునా ముంచిన జగన్‌ను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. మరమగ్గ కార్మికులకు 500యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నిరుపేదలను ఆదుకుంటామని చెప్పారు. సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నగరి పట్టణ కార్యదర్శి శ్రీనివాసన్, నాయకులు మాణిక్యవాసన్, కర్ణ పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

నగరి పట్టణ పరిధిలోని నెత్తంకండ్రిగలో 120మంది వైసీపీ నాయకులు భానుప్రకాష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నేత కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నగరి అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి



గోపాలకృష్ణాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11: నగరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని గోపాలకృష్ణాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలన విచ్చలవిడి అవినీతి, దౌర్జన్యాలు, కబ్జాలు, దోపిడీలతో సాగిందని ధ్వజమెత్తారు. గాలి ముద్దుకృష్ణమనాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి పనులే తప్ప ఈ ఐదేళ్లలో ఒరిగిందేమీ లేదని తేల్చి చెప్పారు. గోపాలకృష్ణాపురంలో గురుకుల పాఠశాల, ఇంటి పట్టాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించింది టీడీపీ ప్రభుత్వంలోనే అని గుర్తుచేశారు. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో ఉన్నతస్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో చంద్రబాబునాయుడు ఆరు గ్యారెంటీలను ప్రకటించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గాలి భానుప్రకాష్, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరుణాయాదవ్, గంగా కుమార్, గంగయ్య, హేమావతి, జనసేన నాయకుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

భానుప్రకాష్‌కు ఆహ్వానం

వడమాలపేట, ఏప్రిల్ 11: వడమాలపేటలో ఈనెల 14న నిర్వహించే అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొనాలని నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ను ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం నాయకులు ఆహ్వానించారు. గురువారం తిరుపతిలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో జయంత్, గురవయ్య, వినోద్, వెంకయ్య, నాగరాజు, సుబ్రహ్మణ్యం, బాల, నాగేంద్ర పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



ఎన్‌జీవో కాలనీలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినం పురస్కరించుకుని పట్టణంలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువారం పట్టణంలోని ఎన్‌జీవో కాలనీ, గేటు పుత్తూరు, షాపువీధి మసీదుల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొని నమాజు చదివారు. ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి



జింకలమిట్టలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ఏర్పేడు, ఏప్రిల్ 11: చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఏర్పేడు మండల నాయకులు అన్నారు. ఏర్పేడు మండలం గోవిందవరం పంచాయతీ జింకలమిట్ట కాలనీలో గురు వారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ ధనంజయులనాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొన్నారావు, రాఘవేంద్రరావు, చంద్రశేఖర్‌నాయుడు, రాజకుమార్‌నాయుడు, రవికుమార్, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, రాచేటి సుబ్రహ్మణ్యం, చిరంజీవినాయుడు, నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్



స్వామి, అమ్మవారి చిత్రపటం అందుకుంటున్న ముఖేష్ కుమార్ మీనా

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11: ముక్కంటి ఆలయాన్ని గురువారం ఏపీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఈవో నాగేశ్వరరావు వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో పండితులు శేష వస్త్రంతో సత్కరించి ఆశీర్వాదం అందజేశారు. ఈవో నాగేశ్వరరావు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందించారు.

చైల్డ్ డెవలప్‌మెంట్ స్ర్కీనింగ్ పరీక్షలకు విశేష స్పందన



చిన్నారులతో మాట్లాడుతున్న వైద్యురాలు

వరదయ్యపాళెం, ఏప్రిల్ 11: వరదయ్యపాళెం మండలంలోని గోవర్ధనపురంలో లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైసోల్ సంస్థ నిర్వహించిన చైల్డ్ డెవలప్‌మెంట్ స్ర్కీనింగ్ (పిల్లల అభివృద్ధి) పరీక్షలకు విశేష స్పందన లభించింది. మాజీ సర్పంచ్ బొప్పన గురురత్నంశెట్టి మనవరాలు బొప్పన సాయి హారిక ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఇందులో స్పీచ్ అండ్ లాంగ్వేజ్ (మాటలు), గ్రహణశక్తి, ఐక్యూ, ప్రవర్తన, జ్ఞానశక్తి వంటి వాటికి స్ర్కీనింగ్ నిర్వహించారు.

బోరు మోటారుకు నిప్పు





కాలిన బోరుమోటారు, ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు

తొట్టంబేడు, ఏప్రిల్ 11: తొట్టంబేడు పంచాయతీ బీడీ కాలనీలో బోరు మోటారు పక్కనే ఉన్న గడ్డిపొదలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో బుధ వారం రాత్రి మోటారు వైర్లు కాలిపోయాయి. ఫలితంగా కాలనీలో నీటి సమస్య ఏర్పడింది. కాలనీలో ముస్లింలు అధికంగా ఉండడం పైగా రంజాన్ పర్వదినం కావడంతో వారికి ఇబ్బంది కలగకుండా ఎంపీడీవో స్పందించి వెంటనే ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య



ప్రమోద్‌కుమార్ (ఫైల్ ఫొటో)

కేవీబీపురం, ఏప్రిల్ 11: మండలంలోని కాళంగి అరుంధతివాడకు చెందిన ఆటో డ్రైవర్ ప్రమోద్‌కుమార్ (39) ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం మేరకు.. ప్రమోద్ కుమార్ ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆటోను అమ్మేశాడు. అప్పుల బాధ, కుటుంబంలో స్వల్ప కలహాలతో మనస్తాపం చెందాడు. బుధవారం రాత్రి పురుగుల మందు తాగాడు. గుర్తించిన స్థానికులు శ్రీకాళహస్తి ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి తిరుపతి స్విమ్స్‌కు గురువారం ఉదయం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఆయనకు భార్య గాయత్రి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరుతున్నారు.

టీడీపీ ప్రభంజనం ఖాయం: ఆదిమూలం



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిమూలం

పిచ్చాటూరు, ఏప్రిల్ 11: టీడీపీ ప్రభంజనం ఖాయమని టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం పిచ్చాటూరు పట్టణంలోని బజారువీధిలో టీడీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టీడీపీ ప్రభంజనం ఖాయమన్నారు. మరో 32 రోజులు కష్టపడి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుదామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, నాయకులు బాలరాజు, రవినాయుడు, జయచంద్రనాయుడు, అంబు, రవి, వాసు, జనసేన కులశేఖర్, దేవా, బీజేపీ హెన్రీ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఈవో పదవికి ధర్మారెడ్డి అనర్హుడు : బీజేపీ

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 11 : ధర్మారెడ్డి టీటీడీ ఈవో పదవికి అనర్హుడని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వరప్రసాద్ విమర్శించారు. తమ పార్టీ నేత భానుప్రకాష్‌రెడ్డిపై అనుకూల పత్రికలో బురదచల్లే రాతలు రాయించడం మానేసి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వం రాగానే ఈవో ధర్మారెడ్డి అవినీతిపై విచారణకు పట్టుబడతామని తెలిపారు. తిరుపతిలో రోడ్ల పేరుతో ఎమ్మెల్యే, ఆయన తనయుడు పెద్దయెత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో సుబ్బుయాదవ్, భాస్కర్, దేవ, నాగముని పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో చోరీ

తొట్టంబేడు, ఏప్రిల్ 11: మండలంలోని రాంబట్లపల్లి గ్రామంలోని సాయి బాబా మందిరంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు గుడితాళాలు పగలగొట్టి హుండీలోని నగదును కాజేశారు. హుండీని సమీపంలోని ముళ్లపొదల్లో పడేశారు. ఎస్ఐ రాఘవేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ముళ్లపొదల వద్ద వదిలి వెళ్లిన హుండీ

టీడీపీ బీసీల పక్షపాతి: సుధీర్





జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న సుధీర్ రెడ్డి, ఈదులగుంట ఈద్గా ప్రార్థనల్లో సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11: జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో భాగంగా టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పక్షపాతిగా నిలిచిందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన పోరాటాలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీల కోసం టీడీపీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు చెంచయ్య నాయుడు, నాగమల్లి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ● పట్టణంలోని పూసల వీధిలో టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూజలు చేసి పూల మాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్రశేఖర్ నాయకులు భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు. ● పట్టణంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, గురుమూర్తి పాల్గొన్నారు.

మతసామరస్యం మహోన్నతం

రంజాన్ పండుగలో దాగి ఉన్న మతసామరస్యం ఎంతో మహోన్నతమైనదని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలోని ఈదుల గుంట, అయ్యలనాడు చెరువు ఈద్గాల్లో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్‌కుమార్, ఖాదర్, చాంద్ బాషా, జిలాని, షాకిర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

ఏర్పేడు: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి అన్నారు. గోవిందవరం ఎస్టీకాలనీ, సీతారాంపేట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పొన్నారావు, మాజీ జడ్పీటీసీ ధనంజయులనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకులు చిరంజీవులునాయుడు, నాగరాజు నాయుడు, శ్రీని వాసులు యాదవ్, వెంకటరమణ యాదవ్, నరసింహులుయాదవ్, హంసవేణి, గోపాల్‌రెడ్డి, హేమాక్షి రాయల్, బీజేపీ, జనసేన మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీతారామపేటలో ప్రచారం నిర్వహిస్తున్న రిషితారెడ్డి

'దోచుకున్నది వారు.. నిందలు నాకు'

● ఇసుక, మట్టి, మైనింగ్ మంత్రి కనుసన్నలోనే ● టీడీపీ అభ్యర్థి ఆదిమూలం

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 11: మట్టి నుంచి కంకర వరకు దోపిడీ అంతా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కనుసన్నలోనే జరిగినా నింద మాత్రం తనపై వేశారని టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం విమర్శించారు. మండల కేంద్రంలోని పాతరైస్ మిల్ వద్ద టీడీపీ, జనజేన, బీజేపీల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని చెప్పి వారికి చేసింది ఏమీ లేదన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 స్థానాలు ఉంటే వైసీపీ 10 స్థానాలు రెడ్లకే ఇచ్చారని, రిజర్వేషన్ లేకపోతే ఈ మూడు స్థానాలు కూడా రెడ్లకే కేటాయించే వారని చెప్పారు. కేంద్ర పథకాలకు జగన్ తన ఫొటోను పెట్టికుని ఆయనే చేసినట్లు ప్రచారం చేసుకున్నారని తెలిపారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని, పవన్, మోదీతో నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. వైసీపీ పించన్లతో ఓట్ల రాజకీయం చేసిందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వరప్రసాద్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి లావణ్యకుమార్, జిల్లా కార్యదర్శి హేమకుమార్, జిల్లా అధ్యక్షుడు మునికృష్ణ, మునిచంద్రారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవయ్య మాదిగ, మండల టీడీపీ అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, పార్లమెంట్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయుడు, నాయకులు మునెయ్య నాయుడు, వెంకటచలం, భూపయ్య, శ్రీనివాసులు, మధు నాయుడు మనోహర్ నాయుడు, శశియాదవ్, మణి, బాబు, వీరరాఘవులు, మునెయ్య, చెంచు రామ నాయుడు, రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిమూలం

గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11: ముక్కంటి ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ముందుగా గురు దక్షిణామూర్తి సన్నిధిని శుద్ధిచేశారు. శాస్త్రోక్తంగా కలశస్థాపన చేసి భక్తుల నుంచి సంకల్పం స్వీకరించారు. వివిధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వర్ణ కవచాలంకృతంగా అలంకరించారు. పసుపు వర్ణ పూలు, ముడిశెనగల దండలను భక్తులు సమర్పించారు. వేదమంత్రాలు మధ్య దూప, దీప, నైవే ద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



విశేషాలంకారంలో గురుదక్షిణామూర్తి

కందిపప్పు హుష్‌కాకి

రేషన్ సరుకుల్లో ఎనిమిది నెలలుగా కానరాని వైనం



ఎండీయూ వాహనంలో బియ్యం, చక్కెర పంపిణీ

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 11 : జగన్ సర్కారులో రేషన్ సరుకులు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం తప్ప రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులకు ఉచితంగా ఏమీ ఇవ్వడంలేదు. 2014 సంవత్సరానికి ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో బియ్యంతో పాటు కిరోసిన్, చక్కెర, పామోలిన్, గోధుమ పిండి, కారం పొడి, పసుపు, ఉప్పు ఇలా తొమ్మిది రకాల వస్తువులు ఇచ్చేవారు. ఆరేడు నెలలుగా బియ్యం, చక్కెర, అప్పుడప్పుడూ గోధుమ, రాగి పిండి మాత్రమే పంపిణీ చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా 45 శాతం కార్డుదారులకు కందిపప్పు ఇవ్వడంలేదు. కార్డుదారులకు రాయితీపై కిలో రూ.67 వంతున ఇవ్వాల్సి ఉంది. ఇవ్వకపోవడంతో ప్రజలు బయట రూ.160 పెట్టి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కిలోకు దాదాపు రూ.83 నుంచి 84 అధికంగా పెట్టాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. ఈ నెలలోనూ బియ్యం, చక్కెర మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇదే అదనుగా మార్కెట్లో కందిపప్పు ధర రోజురోజుకూ పెరిగిపోతోంది. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కార్డుదారులు కోరుతున్నారు.

'గీతాంజలి మళ్లీ వచ్చింది'కి మంచి టాక్

● హీరోయిన్ అంజలి, హీరో శ్రీనివాస్‌రెడ్డి

తిరుమల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర స్వామి దయతో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సినిమాకు మంచి టాక్ వచ్చిందని హీరోయిన్ అంజలి, హీరో శ్రీనివాస్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చిత్రం గురువారం విడుదలైన సందర్భంగా వారు చిత్ర దర్శకుడు శివ తుర్లపాటి, రచయిత కోనా వెంకట్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణతో కలిసి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించు కున్నా రు. దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ తమ సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని కోరారు. శివ వంటి దర్శకులు మరి కొంతమంది సినీ పరిశ్రమలోకి రావాలని కోనా వెంకట్ ఆకాంక్షించారు. కాగా, ఆలయం ముందు వారితో కలిసి అభిమానులు సెల్ఫీ తీసుకున్నారు.



ఆలయం వద్ద చిత్ర బృందం

తారకరామనగర్‌లో పగలే వెన్నెల

తారకరామనగర్, ఏప్రిల్ 11: తారక రామ నగర్‌లో పది రోజులుగా వీధిదీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి వీధి దీపాల నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



పగలు, రాత్రి వెలుగుతున్న వీధిదీపాలు

రుయా ఆవరణలో అగ్ని ప్రమాదం

● బయో వ్యర్థాలకు నిప్పు
● పొగతో రోగుల అవస్థలు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 11: రుయా ఆస్పత్రి ఆవరణలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెద్దఎత్తున పొగ కమ్ముకోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారు. టీబీ వార్డు పక్కనే చెత్తాచెదారంతోపాటు బయో వ్యర్థాలను నిల్వ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వ్యాపించి, బయో వ్యర్థాలకు అంటుకున్నాయి. దీంతో ఆస్పత్రి ఆవరణలో దట్టమైన పొగలు అలముకున్నాయి. దుర్వాసన వ్యాపించింది. ఓ వైపు ఊపిరి అందనివ్వని పొగ, మరోవైపు ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో రోగులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ఆస్పత్రి అధికారులు విషయాన్ని అగ్నిమాపక శాఖాధికారులకు తెలియజేయడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. చెత్తను ఆస్పత్రి ఆవణలో డంప్ చేయడం ప్రమాదమని తెలిసినా పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు వినిపించాయి. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మంటల్లో కాలుతున్న బయో వ్యర్థాలు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





శ్రీకాళహస్తి ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు , రేణిగుంట ఈద్గా వద్ద మజ్జిగ, స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11: శ్రీకాళహస్తిలో గురువారం రంజాన్ పండుగ ఘనంగా జరిగింది. నెల రోజుల క్రితం రంజాన్ మాసం ప్రారంభమైన విషయం తెలిసిందే. భక్తిశ్రద్ధలతో పరమ పవిత్రంగా ఈ మాసాన్ని ముస్లింలు ఆరాధించారు. నెలరోజులపాటు సంప్రదాయబద్ధంగా కఠిన ఉపవాస దీక్షలను ఆచరించారు. బుధవారం నెలవంక దర్శనంతో గురువారం రంజాన్‌ను వేడుకగా చేసుకున్నారు. ఉదయం నుంచే పిల్లలు పెద్దలు కొత్త దుస్తులు ధరించి ప్రార్థన ఈద్గాలకు తరలివచ్చారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వరదయ్యపాళెం: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయమే ముస్లింలు నూతన దుస్తులు ధరించి ఒకరి కొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గాలో ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. పేద ముస్లింలకు దస్తులు పంపిణీ చేశారు.

కేవీబీపురం: మండలంలోని ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంజూరు, రాగిగుంట, కర్లపూడి, ఓళ్లూరు, పెరిండేశం గ్రామాల్లో పండుగ శోభ కనిపించింది.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట, కాటూరు, గాజుల పెళ్లూరు గ్రామాలలో మసీదులను విద్యుత్ దీపాలతో అలకంరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తారకరామనగర్: కరకంబాడి పంచాయతీ తారకరామనగర్‌లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మతపెద్ద షేక్ ఆజమ్ ప్రవక్త సూక్తులను వివరించారు.

రేణిగుంట: రేణిగుంటలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు మునిచంద్రారెడ్డి, మెహ బూబ్‌బాషా, పార్లమెంటు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యంరెడ్డి, టీడీపీ నాయ కులు పుష్పనాథన్, కన్నన్‌రెడ్డి, మురళి, జ్యోతి నారాయణ, ఎంజీ రాజేష్ రెడ్డి, నరసింహులు స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. సుమోస్టాండ్ అధ్య క్షుడు షంషేర్ ఆధ్వర్యంలో మజ్జిగ, లెమన్ పంపిణీ చేశారు.

సత్యవేడు/నాగలాపురం: రంజాన్ వేడుకలను ముస్లింలు సత్యవేడు మండలంలో భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. పట్టణంతో పాటు దాసుకుప్పం, శిరుణంబూదూరు, ఏఎంపురం గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక మసీదులో ఇమాం అల్లా శాంతిసందేశాలను వినిపించారు. ● నాగలాపురం, టీపీకోట గ్రామాలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. టీపీకోటలో క్రికెట్ పోటీలు నిర్వహించారు.






వరదయ్యపాలెంలో, కేవీబీపురంలోని ఓళ్లూరుమసీదులో ప్రార్థనలు

తాగునీటి వృథాను అరికట్టండి

తారకరామనగర్, ఏప్రిల్ 11 : వేసవిలో తాగునీటి సమస్యతో పలుచోట్ల జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. అయితే తారకరామనగర్‌లో కనిపిం తాగునీరు వృథాగా పోతోంది. కరకంబాడి పంచాయతీ తారకరామ నగర్‌లో పబ్లిక్ తాగునీటి కొళాయి కనెక్షన్ మరమ్మతుకు గురై నిత్యం తాగు నీరు వీధుల్లో ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి తాగునీటి కొళాయిని బాగుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



కొళాయి లేని కనెక్షన్